జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 04-7-2025 పేజీలు : 7



# కోరుట్ల ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కోరుట్ల జులై 03 ప్రజాజ్యోతి ప్రతినిధి:** మొహరం వేడుకల్లో భాగంగా గురువారం రోజున కోరుట్ల పట్టణ అయిలాపూర్ దర్వాజా వద్ద అసురా?నాలో ప్రతిష్టించిన పీరిలను భూమ్ సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీరిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### మహిళలకు నెల నెలా ఆదాయం

# లభించేలా మార్కెట్ సుస్థిరం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని

సందర్శించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -03 : మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ లో స్థానం సుస్థిరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని సందర్శించారు. రిజెన్ ఆర్ట్స్ శిక్షణ పోందిన మహిళలు ఎటువంటి యంత్రాల సాయం లేకుండా చేతితో తయారు చేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ స్వశక్తి సంఘాలకు చెందిన 30 మందికి మహిళలు రెజిన్ ఆర్ట్స్ లో శిక్షణ అందించడం జరిగిందని అన్నారు.

మిగతా 4లో...




# ఆత్మీయ భరోసా ఇంకెప్పుడు?

- ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అర్హులు
- జిల్లాలో 19,082 మంది గుర్తింపు

కరీంనగర్, జూలై 3: ఈ వర్షాకాలానికి సంబంధించి పంటల సాగుకు భూమి కలిగిన ప్రతీ రైతుకు రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా పేరిట ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున బ్యాంకు ఖాతాలకు పెట్టుబడి సాయం అందజేసింది. జిల్లాలో ఈ పథకం కింద 1.21 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. దీంతో రైతులు పంటల సాగులో బిజీగా మారారు. మరో వైపు భూమి లేని నిరు పేదలకు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నా రు. అర్హుల జాబితా ఇప్పటికే రూపొందించినా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేకపోవడంతో అర్హులు నిరాశ చెందుతున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం రేషన్ కార్డును యూనిట్‌గా సెంటు భూమి లేని నిరుపేదలను అర్హులుగా గుర్తించారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం కింద కనీసం 20 పనిదినాలు పూర్తి చేసి ఉండాలి. అయితే కుటుంబంలో యజమానిగా ఎవరు ఉన్నా సదరు కుటుంబంలోని మహిళను ప్రభుత్వం లబ్ధిదారుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ లెక్కన జిల్లాలో 19,082 మంది అర్హులకు సాయం అందించాలని అధికారులు జాబితాను రూపొందించారు. మొదటి విడత నగదు సాయం ఆరు వేల రూపాయల నగదును ఈ ఏడాది జనవరి 26 తేదీన జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ పథకాల అమలు కోసం మండలానికి ఓ గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. జిల్లాలో 15 గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే నగదు జమ చేశారు. మిగిలిన అర్హులకు మార్చి 31 వరకు జమ చేస్తామని పలు మార్లు ప్రజాప్రతినిధులు ప్రకటించినా అమలుకు నోచుకోలేదు. రెండోవిడత సాయం అందించాల్సిన సమయం వచ్చినా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. అయితే ఇటీవల రైతుభరోసా నిధులు విడుదల చేయడంతో అర్హులు ఆత్మీయ భరోసాపై ఆశలు పెట్టుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**-డిటిఎఫ్ అధ్యక్షులు ఆవాల నరహరి**

**ఇల్లందకుంట,జూలై03 ( ప్రజాజ్యోతి ):**
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు స్థానిక సంస్థలు ఎన్నికల ముందే చెల్లించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు.డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవు,టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఇల్లందకుంట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవు,టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట జోన్ కన్వీనర్ ఎబూసి శ్రీనివాస్




మాట్లాడుతూ పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న జిల్లా విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు,మండల విద్యాధికారుల పోస్టులతో పాటు ఉపాధ్యాయుల, పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని,డైట్,బిఇడి కళాశాలలో లెక్చరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి వేణు, రాష్ట్ర కౌన్సిలర్ ఎ%శీ%. సదానందం, ప్రకాష్ , సమ్మిరెడ్డి ,సంతోష్, పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయుల కృషి - పి.హెచ్.సి లో ప్రసవాలు జరిగేలా కార్యాచరణ**

**- అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి - మండలంలో నీటి కాల్వలలో సిల్ట్ పూర్తి స్థాయిలో తొలగించాలి**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై -03 :**
గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పాలకుర్తి మండలం లోని కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, రామారావు పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, జయ్యారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎస్సీ సంక్షేమ హాస్టల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుట్నూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయం, కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. రాబోయే మార్చి నాటికి ప్రతి ప్రాథమిక విద్యార్థి చదవడం, రాయడం , చదివింది అర్థం చేసుకోవడం, బేసిక్ మ్యాథ్స్ చేసేలా తయారు చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. మండలంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అన్నారు. కొత్తపల్లి ఎం.పి.యూ.పి.ఎస్ లో అదనపు వాష్ బేసిన్, ఇంటర్ లాకింగ్ టైల్స్ వేయాలని, జయ్యారం జడ్పి.హెచ్.ఎస్. లో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జయ్యారం ఎస్సి హస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూరు లో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సి హస్టల్ అదనపు డార్మటరీ, డైనింగ్ హాల్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జయ్యారం గ్రామ పంచాయతీ తాత్కాలికంగా పాఠశాలలోని అదనపు తరగతిలోకి మార్చాలని అన్నారు. కేజిబీవీ పుట్నూరు లో అదనపు డ్రైనేజీ లైన్, లైటింగ్ , సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని అన్నారు. 400 నుంచి 600 చదరపు గజాల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సకాలంలో పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. పుట్నూరు పి.హెచ్.సి లో సాధారణ ప్రసవాలు జరగాలని అన్నారు. గర్భిణీ మహిళలను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పక్కగా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించాలని, డయాగ్నొస్టిక్ హబ్ వద్ద వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు రోగుల నుంచి శాంపిల్స్ సేకరణ, తరలింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. అయూష్ విభాగంలో వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. పి.హెచ్.సి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు కు ప్రతి మండల అగ్రికల్చర్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సాగు జరగాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం పనులు వేగవంతం చేయాలని అన్నారు. రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. మండలంలోని నీటిపారుదల కాలువలలో సెంటు తొలగింపు పనులు పూర్తి చేయాలని అన్నారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పుట్నూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థితిగతుల పై నివేదిక అందించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. రామ్మోహన్ చారి, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఎం.ఈ.ఓ. విమల, హౌసింగ్ డీఈ దస్తగిరి, ఏఈ పంచాయతీ రాజ్ రుషి కేష్, ఎంపీ ఓ సుదర్శన్, వైద్య అధికారులు డాక్టర్ సాయి సూర్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి డి స్వరూప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సారయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక జులై 03:(ప్రజా జ్యోతి):**
వీణవంక మండలం బేతిగల్ గ్రామ మాజీ సర్పంచ్ సారయ్యకి వార్డ్ మెంబర్ సంపత్ గత నెలలో వీణవంక మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం లో గాయాల పాలయ్యారు.మాజీ సర్పంచిని గురువారం హనుమకొండ లోని మాక్స్ కేర్ హాస్పిటల్ లో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను సూచించారు.వీరి వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా పని చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**క్యాన్సర్ స్క్రీనింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -03 :**
క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోహిణి ఫౌండేషన్ ద్వారా 10 గ్రామాలలో పర్యటించి 2 వేల కు పైగా ప్రజలను క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని అన్నారు. ప్రజల అలవాట్ల ఆధారంగా పరీక్షలు నిర్వహించి 104 మందికి క్యాన్సర్ గుర్తించామని, వీరిలో 90 మంది స్టేజి 3, స్టేజి 4 దశలో ఉన్నారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, క్యాన్సర్ వల్నరబుల్ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ రంగంలోని క్యాన్సర్ చికిత్స అందించే ఆసుపత్రులతో కోఆర్డినేట్ చేసుకుంటూ క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని అన్నారు.30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వారిని ఎన్.సి.డి సర్వే లో భాగంగా నోటి క్యాన్సర్ లక్షణాలు పరిశీలించి, అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. క్యాన్సర్ రోగులకు చికిత్స అందించిన తర్వాత మళ్ళీ చెడు అలవాట్లు బారినపడకుండా కౌన్సెలింగ్ అందించాలని అన్నారు. క్యాన్సర్ కేసులు గుర్తించిన రోగులకు ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని, సరైన చికిత్స తీసుకుంటూ అలవాట్లు మార్చుకుంటే నయం చేయవచ్చని భరోసా కల్పించాలని అన్నారు. కొత్త క్యాన్సర్ కేసులు రాకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో 8 లక్షల జనాభా ఉందని, 5 వేల వరకు క్యాన్సర్ కేసులు ఉండే ఆస్కారం ఉంటుందని, వీరికి ఎటువంటి చికిత్స అందించాలి, గుర్తింపు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల చోప్పున బీమా చెల్లింపు**

**-సహజ మరణాలు పొందిన 85 మంది మహిళల రుణాల క్రింద రూ. 79 లక్షల 96 వేల 861 చెల్లింపు**

**-లోన్ బీమా ప్రమాద బీమా పథకం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -03 :** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 91 మహిళలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల క్లెయిమ్ చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. .ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక మహిళా సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ లోన్ బీమా-ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమా పథకం కింద నామినీ కు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సహజంగా మరణిస్తే గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు ఆ రుణాలు చెల్లించేలా లోన్ బీమా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో ఒకవేళ మహిళకు శాశ్వత అంగవైకల్యం 50 శాతం పైగా ఏర్పడితే 5 లక్షల రూపాయల వరకు బీమా వస్తుందని కలెక్టర్ తెలిపారు.మహిళా సభ్యుల సహజ మరణాలు మంథని నియోజకవర్గం పరిధిలో 18, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 42, రామగుండం నియోజకవర్గ పరిధిలో 16, ధర్మారం మండల పరిధిలో 7 జరిగాయని, ప్రమాదవశాత్తు మరణాలు మంథనిలో 1, పెద్దపల్లిలో 4, రామగుండంలో 1 జరిగాయని కలెక్టర్ తెలిపారు.మన పెద్దపల్లి



జిల్లాలో ఇప్పటివరకు రుణాలు తీసుకున్న 85 మంది మహిళలు సహజంగా మరణిస్తే లోన్ బీమా కింద వారి రుణాలు 79 లక్షల 96 వేల 861 రూపాయలను బీమా సొమ్ముతో చెల్లించామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల రూపాయల చోప్పున మొత్తం 60 లక్షల రూపాయలు బీమా సొమ్ము చెల్లించామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సహజ ప్రమాదవశాత్తు మరణాలు కలిపి 91 మంది మహిళ సంఘ సభ్యులు మరణిస్తే వారికి లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ సుస్థిరం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -03 :** మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ లో స్థానం సుస్థిరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని సందర్శించారు. రిజెన్ ఆర్ట్ శిక్షణ పొందిన మహిళలు ఎటువంటి యంత్రాల సాయం లేకుండా చేతితో తయారు చేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ స్వశక్తి సంఘాలకు చెందిన 30 మందికి మహిళలు రెజిన్ ఆర్ట్ లో శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. రెజిన్ ఆర్ట్ శిక్షణ నేర్చుకున్న మహిళలు ఆర్టికల్స్ తయారు చేసి నెల నెలా ఆదాయం పొందేలా మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి



రవీందర్, డి.పి.ఎం.లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**ఇల్లందకుంట,జూలై03(ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ ని ఇల్లందకుంట బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తమ దృష్టికి వచ్చినవి పరిష్కరించాలని, శాంతిభద్రతలకు ప్రాముఖ్యత కల్పించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులకు తగిన సూచనలు కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, తడిగొప్పుల రమేష్, రావుల విజయ్ బాబు, తాళ్ల పాపిరెడ్డి, కొక్కుల దేవేందర్, వలసాని సునీల్, తిరుపతి మొండయ్యా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ను తనిఖీలు చెయ్యాలి

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి వినతి**



**హుజురాబాద్, జూలై03( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల, కళాశాల బస్సులను తనిఖీలు చేసి ఫిట్ నెస్ లేని బస్సు లను సీజ్ చేయాలని, స్పెషల్ డ్రైవ్ చెయ్యాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణుకి గురువారం వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ... విద్యాసంవత్సరం ప్రారంభం మైన నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీలు చేయాలని అలాగే ప్రతి బస్సుకు ఎడమవైపు, వెనుక స్కూల్ పేరు చిరునామా, ఫోన్ నెంబర్లు మరియు పసుపు ఉండే విధంగా చూడాలని ఫైర్ సేఫ్టీ బస్సు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో కొన్ని ప్రైవేట్ పాఠశాల బస్సుల్లో సామర్థ్యానికి మించి ఎక్కువగా విద్యార్థులనుఎక్కించుకుంటున్నారని అలాగే అనుమతి లేకుండా ఫిట్ నెస్ లేకుండా తిరుగుతున్నాయని వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అలాగే బస్సుల పత్రాలను, డ్రైవర్ సామర్థ్యాలను డ్రైవర్ లైసెన్స్ లను పరిశీలించాలని నిబంధనలు పాటించని ఫిట్నెస్ సర్టిఫికెట్స్ లేనటువంటి ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటించకపోతే ఖాతాలు ఖాళీ!

**- సైబర్ మోసాలపై రామగిరి ఎస్.ఐ టి.శ్రీనివాస్ హెచ్చరిక**

**- బేగంపేట గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై చైతన్య సదస్సు**



**రామగిరి, జూలై 03 (ప్రజాజ్యోతి) :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన ఒకవైపు లాభాలు పెరుగుతున్నా, మరోవైపు ఆ సదుపాయాలను దుర్వినియోగం చేస్తున్న సైబర్ నేరగాళ్లు సామాన్య ప్రజలను మోసాలకు గురిచేస్తున్న నేపథ్యంలో, రామగిరి పోలీస్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గురువారం బేగంపేట గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో రామగిరి ఎస్.ఐ టి.శ్రీనివాస్ పాల్గొని గ్రామస్తులకు విలువైన సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈ మధ్య కాలంలో బ్యాంకింగ్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఫోన్ కాల్ ద్వారా వ్యక్తిగత సమాచారం అడిగి డబ్బులు దోచే ఘటనలు పెరుగుతునందున ఎవరూ కూడా తమ బ్యాంక్ ఖాతా వివరాలు, డెబిట్/క్రెడిట్ కార్డుల సంఖ్యలు, ఓటీపీలు ఇతరులకు చెప్పొద్దన్నారు. ప్రభుత్వం, బ్యాంకులు ఎప్పుడూ ఇలా వ్యక్తిగత సమాచారం అడగవనీ, అలా ఎవరైనా అడిగితే వెంటనే అప్రమత్తమై 1930 నంబర్కు ఫిర్యాదు చేయాలనీ తెలిపారు. అలాగే, ఫోన్లో 'లింక్ క్లిక్ చేయండి', 'లాటరీ వచ్చిందంటూ' వచ్చే సందేశాలను తక్షణమే డిలీట్ చేయాలని, సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫేక్ మెసేజ్లను నమ్మవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలపై కేసులు నమోదు చేయించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి, జూలై - 03:** క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31 సంవత్సరాల మహిళ పోతుల స్రవంతి గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ లో స్టోన్స్ తో కడుపు నొప్పి, వాంతులు లాంటి సమస్యలతో బాధ పడుతుంది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రో స్కోపిక్ ద్వారా గ్లాడ్ బ్లాడర్ సర్జరీ లు నిర్వహిస్తున్నారని తెలుసుకోని, మూడు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ నం సంప్రదించారు .ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని, గురువారం విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ చేయడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ సర్జరీ లు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం వల్ల పెద్దపల్లి లో ని పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా వుంది అని పేషెంట్ బంధువులు సంతృప్తి వ్యక్తం చేసారు. అదే విధంగా పెద్దపల్లిలో ఉండే 36 సంవత్సరాల గడ్డం కవిత, గర్భ సంచిలో గడ్డలతో తీవ్ర రక్త స్రావంతో గత కొంత కాలంగా బాధ పడుతున్నది. ఇట్టి పేషెంట్ డా. అనసూయ, డా. శ్రీధర్ లను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సదరు పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని స్కానింగ్, 2 డి ఎకో, రక్త పరీక్షలు చేశారు. సదరు మహిళకు గతంలో మూడు పెద్ద ఆపరేషన్ లు జరిగినాయి. ఇలాంటి పేషెంట్ కు 4వ ఆపరేషన్ చేసినప్పుడు పేగులు, మూత్రాశయం గర్భ సంచికి అత్తుకొని ఉండడం వలన ఈ నాలుగో ఆపరేషన్ సంక్లిష్టంగా ఉంటుంది. ఈ పేషెంట్ కు డా. అనసూయ, డా. స్వాతి, డా. శ్రీధర్ వైద్యం బృందం ఈ సర్జరీ ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న నవ జాత శిశు కేంద్రం లో ఈ రోజె పది మంది నవ జాత శిశువు లు చికిత్స పొందుతున్నారు. దీనిలో ఒక శిశువు కు సి పాప్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం కూడా జరుగుతుంది. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## హుజురాబాద్ ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు



**-హుజురాబాద్,జూలై03( ప్రజాజ్యోతి ):** హుజూరాబాద్ ఏసీపీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత – జయపాల్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరిత జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడటంలో మాధవికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు.

అనంతరం ఈ నెల 7న మండలంలోని చెల్పూర్ లో జరిగే కంటి వైద్య శిబిరానికి హాజరు కావాలని ఏసీపీని కోరారు.

## పర్యావరణంపై హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో సింగరేణి కీలక ఒప్పందం

**-కేంద్ర మంత్రి సమక్షంలో సంతకాలు-7కోట్ల మొక్కలను నాటడమే లక్ష్యం**

**-సింగరేణి ఎండి బలరాం**




**గోదావరిఖని , జులై 3(ప్రజా జ్యోతి):** పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ,అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి,పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా,పర్యావరణ పరిరక్షణ సంస్థ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం)తో సింగరేణి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.గురువారం హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతివనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్,హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు.ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది.ఈ సందర్భంగా సింగరేణి ఎండి బలరాం మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేయడం,పెద్ద ఎత్తున మొక్కలను నాటడం,పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం,హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఓపెన్ కాస్ట్ ల ఓవర్ బర్డెన్ డంపుల పై,ఖాళీ ప్రదేశాలలో బొగ్గు,రవాణా బెల్టులకు,రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు.ప్రతీ ప్రదేశంలో నాటిన మొక్కలు 90% పై వృక్షాలుగా పెరగడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ వారి అవసరాలకు,ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుందన్నారు.సింగరేణి ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేసినట్లు వెల్లడించారు.14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతామని,కేంద్ర పర్యావరణ,అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు బలరాం పేర్కొన్నారు.సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం ఉపయోగపడుతుందన్నారు.కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు,పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని,ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత,సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ కార్యదర్శి సతీష్ చంద్ర దూబే,బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర సింగ్ బ్రార్,సింగరేణి డైరెక్టర్ (పా) గౌతం పొట్రు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాక



**కొనరావుపేట: జూలై.3(ప్రజా జ్యోతి):** మండలం లోని మరిమడ్ల గ్రామంలో శుక్రవారం రోజునఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాలకు భూమి పూజ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటిస్తారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజి తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

**వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్**



**జమ్మికుంట,జూలై03 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్ అందిస్తున్నామని పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ని సంస్థ నిర్వాహకులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్, కుమారి, ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు**




**జమ్మికుంట, జూలై03( ప్రజాజ్యోతి ):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంధ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు హుజురాబాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి తెలిపారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు, గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. వసతి గృహంలోని వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా,పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.ఈ కార్యక్రమములో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ఝాన్సీ,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపర్ వైజర్ కుసుమ కుమారి, పంచాయతీ సెక్రెటరీ రాము,ఏఎన్ఎం మనీ,ఆశా కార్యకర్తలు సంపూర్ణ,దీపిక, పుష్పలత విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ క్రైం,జులై 03 ,ప్రజాజ్యోతి:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు.పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించకూడదని తెలిపారు.అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు,పాటలు,ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు.ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# రాష్ట్ర, జాతీయ స్థాయి లో రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలి

**-రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 3:** రామగుండము కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ రెండవ రోజు పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును ఈ రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ప్రత్యేకంగా పరిశీలించారు. మొదటగా సీపీ పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న తరువాత జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ ముఖ్య మైన ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని, అనుమానస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప వస్తువులను ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని బీడీ టీమ్ సిబ్బంది చేసి చూపించడం జరిగింది. సీపీ మాట్లాడుతూ... పోలీసు అధికారులు, సిబ్బందిలో సామర్థ్యం, ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని తెలిపారు. కాళేశ్వరం జోన్ స్థాయి డ్యూటీ మీట్ లో 91 మంది అధికారులు, సిబ్బంది కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో వీడియో గ్రఫీ విభాగాల్లో పాల్గొని వారు కనబరిచిన తమ ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసీపీ ఎమ్ రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, ఆర్ ఐ లు దామోదర్ వామనమూర్తి శ్రీనివాస్ మల్లేశం, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శ

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 3:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తుండ్ల రాజు ఇటీవల మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ సర్పంచులుమాదాసి సతీష్ ఓరుగంటి కొమురయ్య గౌడ్ మాజీ ఎంపిటీసీ పొట్యాల మొండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనగంటి రవి తాంద్ర సురేష్ అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ టెక్నాజీతో కశ్మీర్‌లో ఫోన్ ట్రేస్

**బాధితుడికి అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు**



**కరీంనగర్ క్రైం,జులై 03 ,ప్రజాజ్యోతి:** సిఈఐఆర్ టెక్నాజీతో కశ్మీర్‌లో ఫోన్ ట్రేస్ చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం ఫోనును బాధితుడికి అందజేశారు,ఈ సందర్భంగా రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సప్తగిరి కాలనీకి చెందిన అబ్దుల్ రెహమాన్ తన ఫోన్‌ను 2024, సెప్టెంబర్ 2వ తేదీన నగునూరులో పోగొట్టుకున్నారు.వెంటనే ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.సిఈఐఆర్ ఈ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కశ్మీర్‌లో ఉన్నట్లు గుర్తించారు.ఫోన్ ఉన్న ప్రదేశాన్ని పక్కాగా గుర్తించిన పోలీసులు,దానిని తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టిబాధితుడికి అందజేసినట్లు తెలిపారు,ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.

# నేడు ఎల్బి స్టేడియంలో జరిగే బహిరంగ సభకు తరలిరండి



**జమ్మికుంట, జూలై03( ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నేడు జరిగే సభను విజయవంతం చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ అంబాల రాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, ఈ సభకు జమ్మికుంట మండలం నుండి మేధావులు కార్మికులు కర్షకులు దళితులు బీసీలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు.జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో జరిగే ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.

# ఓటరు జాబితా తయారీలో బి ఎల్ వో లు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**పెద్దపల్లి ఆర్డీవోగంగయ్య**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 3:** ఓటరు జాబితా తయారీలో బి ఎల్ ఓ లు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య బి ఎల్ ఓ లకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం రోజున బిఎల్‌ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు డిప్యూటీ తహసిల్దార్ శంకర్ మాస్టర్ ట్రైనర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య ఆర్యులు ఆలీ నిహారిక సూపర్వైజర్లు ఎండి అన్వర్ టి రాజయ్య బి వెంకటేష్ ఎండి అజీముద్దీన్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కాంట్రాక్టు కై పాకులాట

**కొండగట్టుగుట్టపై పట్టుకోసమేనా?**



**మల్యాల, జులై 3, ప్రజా జ్యోతి:** కొండగట్టు సెక్యూరిటీ గార్డుల రిక్రూట్మెంట్ సబ్ కాంటాక్ట్ కోసం కొంతమందిఅక్రమార్కులునానాపాట్లు పడుతున్నారు. కొండగట్టు దేవస్థానం వద్ద పనిచేయడానికి సెక్యూరిటీ గార్డులను కాంటాక్ట్ పద్ధతిలో రిక్రూట్మెంట్చేసుకునేందుకు కాంటాక్ట్ ను కరీంనగర్ కు చెందిన శ్రీ మిత్ర అసోసియేట్స్ కి లభించింది. అయితే సబ్ కాంట్రాక్ట్ కావాలంటూ లేదంటే మీ కాంటాక్ట్ ని రద్దు చేపిస్తామంటూ కొంతమంది వ్యక్తులు ఆ ఏజెన్సీ పై ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు సమాచారం. కొంతమంది వ్యక్తులు వారి యొక్క దందాలను సాగించడానికి కొండగట్టు గుట్టపై పట్టుకోసమే శ్రీమిత్ర అసోసియేట్స్ నుండి సబ్ కాంట్రాక్ట్ కోసం ఒత్తిడి తీసుకొస్తున్నట్లు అంజన్న భక్తుల్లో జోరుగా చర్చ నడుస్తుంది . ఇది ఇలా ఉండగా గతంలో తమతో వెట్టి చాకిరి చేయించుకున్నారని, కొత్త ఏజెన్సీకి కాంటాక్ట్ రావడంతో తమను పక్కన పెడితే తమ ఉపాధిని కోల్పోతామని గతంలో విధులు నిర్వహించిన సెక్యూరిటీ గార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుభవం ఉన్న తమనే మళ్లీ రిక్రూట్మెంట్ చేసుకోవాలని కోరుతున్నారు. గతంలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన వ్యక్తులు ఈ విషయాన్ని నేరుగా కొండగట్టు ఆలయ ఈవో దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. కాంట్రాక్ట్ పొందిన ఏజెన్సీకి ఎలాంటి సూచనలు చేస్తారో? ఆ వ్యక్తులను గుర్తించి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ? వేచి చూడాల్సి ఉంది.

## ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా పల్లెర్ల రమేష్



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జులై 3:కాల్వ శ్రీరాంపూర్ మండల శ్రీరామాంజనేయ ఆటో జీపు యూనియన్ మండల అధ్యక్షుడిగా కిస్టంపేట్ గ్రామానికి చెందిన పల్లెర్ల రమేష్ ఉపాధ్యక్షుడిగా కోళ్ళ భాస్కర్ కోశాధికారిగా దిడ్డి మల్లేషులను గురువారం రోజున ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో జీపు డ్రైవర్లు పాల్గొన్నారు.

## వర్షాకాల దృష్ట్యా పకడ్బందీ గా పారిశుద్ధ్యం నిర్వహించాలి

**- మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**- ఒక మార్పు అభివృద్ధికి మలుపు**

**కోరుట్ల జులై 03 ప్రజాజ్యోతి ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా



ఈరోజు కోరుట్ల పురపాలక సంఘంలో కమిషనర్ రవీందర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అందులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా ప్రత్యేక పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని మరియు ప్రజలకి తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించాలని, హోమ్ కంపోస్టింగ్ మరియు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు వర్షపు నీరు ఆగిన గుంతలని గుర్తించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చాలని చెప్పడం జరిగింది. మరియు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ అరుణ్ కుమార్, లక్ష్మీ , టీ.పి.ఎస్ రమ్య, ఆర్.ఐ క్రాంతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖులను కలిసిన ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు

**జగిత్యాల టౌన్ ,జులై 3, ప్రజా జ్యోతి:**

నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు ప్రముఖులను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీ ఇందిరా భవన్ లో కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పలు అంశాల గురించి ఆయనతో చర్చించారు.ఈ సందర్భంగా జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ



సందర్భంగా యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీంద్రరావు, ఉపాధ్యక్షుడు రాగం రమేష్, ఉత్తం మహేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్, ఎండి ఆజం, కదలి మోహన్ రావు, గోపని నరేందర్ రావు, అట్ల నగేష్, కొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన న్యూ మిలీనియం స్కూల్ విద్యార్థిని

**విద్యార్థినిని అభినందించిన పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి...**

**జమ్మికుంట, జూలై 03 (ప్రజాజ్యోతి) :**





జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న మేకప్ సరయు నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి తెలిపారు. న్యూ మిలీనియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న సరయు రాష్ట్రస్థాయి హిందూ ప్రచార వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో నిర్వహించిన నృత్య పోటీలలో తన సత్తాను చాటి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థానం సాధించిందని తెలిపారు. చదువులోనూ ఎప్పుడూ ముందు వరుసలో ఉండే సరయు తనకు చిన్నప్పటినుండి అలనాటి ప్రాచీన కలయినటువంటి కూచిపూడి నాట్యాన్ని పట్టణంలోని జోషిక నాట్య కళాక్షేత్రం గురువు బాధేల స్వప్న వద్ద నేర్చుకొని రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావడం శుభసూచకమని భవిష్యత్తులో ఆ బాలిక మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమెలోని కళా నైపుణ్యాన్ని గుర్తించి ఆమెను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి విశ్వనాథరెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటు కలకలం

**- 8వ తరగతి విద్యార్థి నవనీత్ కాలుకు రెండు కాట్లు ఉండడంతో కోరుట్ల ఆసుపత్రికి తరలింపు**

**- కాటేసింది పామా?, విషపురుగా స్పష్టత లేకపోవడంతో**

**- అయోమయంలో విద్యార్థులు, పేరెంట్స్**

**- కాటుకు గురైన విద్యార్థికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసిన వైద్యులు**

**- గత ఏడాది పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి.. మరో ముగ్గురు విద్యార్థులకు తప్పిన ప్రమాదం**




**కోరుట్ల జులై 03 ప్రజాజ్యోతి ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటు కలకలం సృష్టిస్తుంది. తాజాగా ఓ విద్యార్థి కాలుకు రెండు కాట్లు ఉండడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తుంది. రాత్రి డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్ళిన 8వ తరగతి విద్యార్థి నవనీత్ ను విష పురుగు కాటు వేసింది. కాలుకు నుంచి రక్తం కారడంతో వెంటనే టీచర్స్ కు సమాచారం ఇవ్వగా వెంటనే కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాలుకు రెండు కాట్లు ఉండడంతో పాము కాటు వేసిందా లేక ఏదైనా విషపురుగు కుట్టిందా అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం ఆ విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్లినప్పుడు ఏదో కుట్టినట్లు అనిపించిందని వెంటనే టీచర్స్ సమాచారం ఇచ్చానని విద్యార్థి చెబుతున్నాడు. డాక్టర్ మాత్రం ఏమి కాటు వేసిందో స్పష్టత లేదని



గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని స్నేక్ బైట్ గా అనుమానిస్తూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకున్నారు. తాజా ఘటనతో విద్యార్థులు పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు.